

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 98 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 09, మార్చి 2026 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అదుపు తప్పుతున్న ఆదర్శం

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

పచ్చి బూతులతో రెచ్చిపోతున్న వాళ్లు అబద్ధాలు ఆడుతూ ఆదర్శవంతంగా బతుకుతున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా మందలించారు.ఎంతటి వారైనా వ్యక్తిగత అభివృద్ధికి వస్తే కడుపు మాడ్చుకొని సంపాదించు కుంటే అది మన పిల్లలకు మంచి జరుగుతుందని అంతేగాని ఇంకొకరి కడుపు కొట్టి సంపాదిస్తే అది మన పిల్లలకే కాకుండా వాళ్ళ పిల్లలకు కూడా చెడు జరుగుతుందన్నది మర్చిపోవద్దని అవినీతి, అక్రమ సంపాదకులను ఉద్దేశించి తెలిపారు.మన ఆస్తులు మన సంపద మన పలుకుబడి మన అధికారిక హోదాలు మన పలుకుబడులు ఇవన్నీ మనకు ఏ మాత్రం శాశ్వతం కాదని తెలిసినప్పటికిని నీతిమాలిన బ్రతుకు బ్రతకడానికే ఎక్కువమంది ఆత్రుత పడుతూ ఆశపడుతూ అరట పడుతున్నారు తప్ప సత్యదూరమైన పద్ధతులను మాని నిజాయితీగా బ్రతుకుదామని ఎవరికీ తోచకపోవడం బరితెగింపు తనమన్నారు.సన్నిహితంగా ఉన్న వాళ్ళను శత్రువులుగా తయారు చేసేది శత్రువులుగా ఉన్న వాళ్ళను బద్ధ శత్రువులుగా తయారు చేసేది ముమ్మాటికి అన్ని రకాల వ్యాపార సంపాదనలేదని గుర్తు చేశారు.ప్రభుత్వాలు ఎంతటి అబద్ధాలకు పునాదులు వేస్తున్నారో నేటి రాజకీయాలను పరిశీలిస్తుంటే స్పష్టంగా తెలిసిపోతుంది అన్నారు.అన్నీ తెలిసి అబద్ధాలు ఆడడం అద్భుతమైన కలలాగా భావిస్తున్నారని అది మనిషి మరుగుజ్జుతనాన్ని తెలియజేస్తుందన్న సంగతిని మరిచిపోతుండడం తీరని లోటులాగా భావించాలన్నారు.దేశంలోని ప్రధాన శాఖలైన అత్యున్నత న్యాయస్థానం యూజీసి లాంటి ప్రధాన శాఖలు దేశ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ వ్యవస్థలకు అన్నిటికి న్యాయస్థానాలకు అన్నిటికి ఆదర్శంగా నిలవడం కోసం పాటిస్తూ అనుసరిస్తున్న విధివిధానాలను సంపూర్ణ ఆధారాలను ప్రభుత్వ అధికారిక వెబ్సైట్లలో పొందుపరుస్తూ ఎంతటి నిజాయితీని ప్రదర్శిస్తున్నారో ఒకవైపు దేశమంతా గమనిస్తున్నప్పటికిని పలు రాష్ట్రాలలో ప్రభుత్వ వ్యవస్థలు ఆధారాలను రహస్యంగా దాస్తూ అధికారిక హోదాలో వేధింపులతో చెలరేగిపోతున్నారని తీవ్రంగా మండిపడ్డారు.ముఖ్యంగా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన అంశాల పరంగా ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు ఏ ప్రభుత్వాధికారైనా పదవి

- మిగతా 2లో..






బేవర్స్ లెక్కలతో బేజారు చేస్తున్నారు
బహిరంగంగా అబద్ధాలాడుతూ బరితెగిస్తున్నారు
మాటలకు చేతలకు ఏమాత్రం పొంతన ఉండదు
ఆధారాలను దాస్తూ నిజాన్ని అబద్ధంగాను అబద్దాన్ని నిజం చేస్తున్నారు
పచ్చి బూతులను పండిస్తున్నారు
నీతి, నిజాయితీని సంపుకొని బతుకుతున్నారు
అబద్ధాలు ఆడటంలో ఆరితేరిపోతున్నారు
సామాన్యుల ఉసురు పోసుకునేటోళ్లకు పైససంపాదనకు మరిగారు
బతికి చెడ్డోడు బాధ్యతగుంటే చెడి బతికినోడు చెలరేగిపోతున్నాడు.
పట్టపగలే పుట్టెడు అబద్ధాలు ఆడుతూ వాటినే ఆదర్శమంటున్నారు.
సాకులు చెబుతూ సాగదీయడంలో సార్లను మించిన దొంగలు లేరు.
డాక్టర్ బరిగెల శివ







## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు

రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం

ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ

ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం



4


## రూ.14 కోట్ల ఆస్తి కంచి పీఠానికి.. ఆదర్శంగా నిలిచిన ఖమ్మం ఉపాధ్యాయుడు

భార్య పోషణకు ఇల్లు, రూ.20 లక్షలు కేటాయించిన కిలారు రామకోటేశ్వరరావు

తన గ్రామానికి పాఠశాల, ఆలయాల నిర్మాణాలకు భూములిచ్చిన దాత

శుక్రవారం కన్నుమూసిన ఉదారమూర్తి

2



## కామారెడ్డిలో ముగ్గురు చిన్నారుల అదృశ్యం కేసులో వీడిన మిస్టరీ

3

## ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ

కడియం, దానంల కేసుల్లో ని తీర్పు రిజర్వ్

సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ ముగించిన స్పీకర్

8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్

కడియం, దానంల భవితవ్యంపై ఉత్కంఠ

2





## విరో-చిత.. విక్టరీ భారత్

టి 20 వరల్డ్ కప్ భారత్ కైవసం.. సమిష్టి పోరాటం సగౌరవాణి నింపింది

మాస్టర్ బ్లాస్టర్ ఆటను ప్రదర్శించిన సంజూ శాంసంగ్

పకడ్బందీగా బౌలింగ్ చేసిన భూమ్రా

145 కోట్ల ప్రజల ఆశలు నిలబెట్టిన భారత క్రికెట్ టీం

డాక్టర్ బరిగెల శివ

2

# విరోచిత విక్టరీ భారత్

**టి 20 వరల్డ్ కప్ భారత్ కైవసం**
**సమిష్టి పోరాటం సగౌరవాణి నింపింది**
**మాస్టర్ బ్లాస్టర్ ఆటను ప్రదర్శించిన సంజూ శాంసంగ్**
**పకడ్బందీగా బౌలింగ్ చేసిన భూమ్రా**
**145 కోట్ల ప్రజల ఆశలు నిలబెట్టిన భారత క్రికెట్ టీం**
**డాక్టర్ బరిగెల శివ**

హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

అవమానాలలో నుండి పుట్టుకొచ్చిన విశ్వాసం ఒక్కసారిగా ప్రపంచాన్ని తన వైపు తిప్పుకునేలా చేసిందని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. విరోచిత బ్యాటింగ్ ఇన్నింగ్స్ తో చేలరేగిన సంజూ శాంసన్ న్యూజిలాండ్ బౌలర్లపై విరుచుకుపడి పరుగుల వరద కురిపించడంతో న్యూజిలాండ్తో జరిగిన టి20 ఫైనల్ మ్యాచ్లో భారత జట్టు రికార్డు స్థాయిలో విజయం సాధించడం కోట్లాది ప్రజల మనసును దోచుకుందని ఆనందాన్ని వ్యక్తపరిచారు. భారీ స్కోరు లక్ష్యం దిశగా రన్ చేజింగ్ బ్యాటింగ్కు దిగిన న్యూజిలాండ్ ను భూమ్రా పదునైన బౌలింగ్ తో పాటు చకచకా వికెట్లు పడగొట్టడం వల్ల భారత విజయం సునాయాసమైపోయిందన్నారు. మూడుసార్లు టీ20 ప్రపంచ కప్పును సాధించిన వెస్టిండీస్ తో సముజ్జీవంగా నిలిచిందన్నారు. లాస్ట్ మూడు మ్యాచ్లలో సంజూ శాంసన్ చరిత్ర స్థాయి ప్రతిభను కనపరచడమే కాకుండా తన ఏక చత్రాధిపతి లాంటి పోరాటాన్ని ప్రదర్శించి ప్రపంచకప్ గెలుపులో అత్యంత విలువైన క్రికెట్ క్రీడా స్ఫూర్తిని కనపరచినాడని ఎంతో అభినందించారు. సమిష్టి విజయంతో ప్రపంచకప్పు ఎగరవేసిన భారత జట్టుపై ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుస్తుందన్నారు. పోరాటానికి మారుపేరుగా నిలిచిన భారత్ ఫైనల్ లో గెలుపొందిన తీరు టీ20 వరల్డ్ కప్ చరిత్రలోనే మొదటిది అన్నారు. భారత ప్రజల ఆశలకు భారత ప్రజల విశ్వాసాలకు అనుకూలంగా క్రీడాస్ఫూర్తిని కనపరచడమే కాకుండా అఖండ విజయాన్ని అందించిన భారత క్రికెట్ టీం క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందని అభినందిస్తూ మరెన్నో పథకాలు మరెన్నో ప్రపంచకప్ లు గెలవాలని మనసారా కోరారు.

## పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఉపాధ్యాయినులకు సత్కారం**
**మహిళ సమాజానికి శక్తిస్వరూపిణి అని మండల అధ్యక్షుడు**
**మనుజేందర్ రెడ్డి వ్యాఖ్య**

మార్చి 08 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట)

పీఆర్టీయూ వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మండలంలోని ఇల్లంద ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షులు మనుజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అశోక్ సారథ్యంలో ఉపాధ్యాయినులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమైందని, అవని నుంచి ఆకాశం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి శ్రీధర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మండల శాఖ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. మహిళల సాధికారతకు విద్య ప్రధాన భూమిక పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ బాధ్యులు బండ రమేష్, గట్టు వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు పారుపల్లి సమ్మారెడ్డి, శ్రీనివాసరావు, సర్వన్, సురేష్, మండల బాధ్యులు తమ్మి దయాకర్, భవాని, శైలజ, అరుణ్ జ్యోతి, వనిత, కళ్యాణి, రజని ప్రియదర్శిని, వాణి, స్వర్ణ, విజయ తదితరులు పాల్గొన్నారు. అలాగే కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన పీఎస్ హెచ్ఎంలు బేతి సాంబయ్య, బండ రమేష్, బొమ్మినేని జితేందర్ రెడ్డి తదితరులను కార్యవర్గ సభ్యులు అభినందించారు. కార్యక్రమానికి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

## ఎన్ఐటీ వరంగల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

వరంగల్, 08 మార్చి 2026(జై భీమ్ న్యూస్)





నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ వరంగల్ (ఎన్ఐటీ వరంగల్) మహిళా సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి 8న బోస్ హాల్లో ఘనంగా నిర్వహించబడ్డాయి. అకాడెమియా మరియు సమాజంలో మహిళల సాధనలను, సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం మహిళా సెల్ చైర్పర్సన్ ప్రొఫెసర్ ప్రియాంక చావ్లా స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. మహిళల సాధికారతకు అనుకూలమైన, సహకార వాతావరణాన్ని విద్యా మరియు వృత్తి రంగాల్లో అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని ఆమె ప్రస్తావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చాహత్ బజ్పాయి, ఐఏఎస్, జిల్లా కలెక్టర్, అలాగే సంస్థ డైరెక్టర్ బిద్యాధర్ సుబుద్ధి హాజరయ్యారు. ముఖ్య అతిథి చాహత్ బజ్పాయి మాట్లాడుతూ మహిళా సాధికారత, నాయకత్వం మరియు సమాన అవకాశాల ప్రాముఖ్యతను వివరించారు. సమానత్వం, సమగ్ర అభివృద్ధికి దారితీసే సమాజ నిర్మాణానికి సమిష్టి దృష్టి అవసరమని ఆమె పేర్కొన్నారు. డైరెక్టర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ విద్య, పరిశోధన మరియు ఆవిష్కరణల రంగాల్లో మహిళల కీలక పాత్రను కొనియాడారు. మహిళలకు సహచరులు, విద్యార్థులు అత్యున్నత గౌరవం ఇవ్వాల్సిన అవసరాన్ని, సమానత్వం ఆధారిత సమగ్ర విద్యా వాతావరణాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ముఖ్య అతిథిని సన్మానించారు. సంస్థలో 25 సంవత్సరాల సేవ పూర్తి చేసిన మహిళా అధ్యాపకులను వారి విశిష్ట సేవలకు గుర్తింపుగా ఘనంగా సత్కరించారు. అదనంగా మహిళా అధ్యాపకులందరికీ స్మారక చిహ్నాలు అందజేశారు. విద్యార్థులు నిర్వహించిన మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చివరగా ఐసీసీ చైర్పర్సన్ ప్రొఫెసర్ పాత్రి వెంకట శ్రీలక్ష్మి కృతజ్ఞతలు తెలుపగా, జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. అనంతరం అతిథులకు హై టీ ఏర్పాటు చేశారు.

# అదుపుతప్పుతున్న ఆదర్శం

మొదటి పేజీ తరువాయి

కాలంలో ఉన్నంతకాలం కొనసాగిస్తున్న అవినీతి అక్రమాలను పదవి పూర్తికాగానే వ్యక్తిగత పెన్ డ్రైవ్ లలో లాప్టాప్లలో వ్యవస్థాపరమైన ఆధారాలను భద్రపరచుకొని ప్రభుత్వ అధికారిక లాప్టాప్ లను నిర్మూలింప చేస్తూ ఆధారాలు లేకుండా మాయం చేస్తున్నారని తీవ్రంగా హెచ్చరించారు. కనీసం రికార్డులనైనా సరిగా ఉండనిస్తారంటే అది కూడా తక్కువేనని అలాంటప్పుడు అధికార వ్యవస్థలు కొనసాగిస్తున్న పరిపాలన లావాదేవీలు ప్రభుత్వాలకు గాని ప్రజలకు గాని ఏ విధంగా తెలియజేయ బడతాయో వాటన్నిటికీ బాధ్యులు ఎవరో, ప్రధాన కారకులు ఎవరో తేల్చుకోలేకపోతున్నామని నేటికి అలాంటి దుస్థితి మార్గాలు పెరిగిపోతూనే ఉన్నాయి తప్ప తగ్గడం లేదన్నారు. ఏ ప్రభుత్వ శాఖలలోనైతే అధికార కార్యాలయానికి సంబంధించిన ఆధారాలను రహస్యంగా భద్రపరుస్తారో అలాంటి కార్యాలయాల్లో ఎక్కువగా అవినీతి ఎక్కువగా అక్రమాలు ఎక్కువగా అణిచివేతలుఎక్కువగా మానసిక వేధింపులకు జరగడానికి ఆస్కారాలు బలంగా ఉంటాయని తెలియజేశారు. ముఖ్యంగా ప్రతి వ్యవస్థలో అక్రమాలు లాంటివి లాంటివి క్షేత్రస్థాయిలో పెరిగిపోగలవన్నారు. ప్రభుత్వాల విధానాలకు విరుద్ధంగా ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ అధికారిక సొమ్మును వ్యాపారాలలాగా పంచుకోవడానికి అధికార పదవులను స్వప్రయోజన శక్తి లాగా ఉపయోగించుకుంటున్నారని వ్యవస్థలలోని వివిధ ధర్మాన్ని పాటించాల్సిన అధికారులు రాజకీయాలకు మరుగుతూ, అదే సందర్భంలో ప్రజలకు సేవ చేయాల్సిన రాజకీయ నాయకులు పదవుల ఆశకు మరుగుతూ ప్రభుత్వాలు నడిపించాల్సిన ప్రజాప్రతినిధులు అబద్ధాలకు మరుగుతూ మొత్తం మీదుగా ఆదర్శవంతం అదుపుతప్పిస్తూ నీతిమాలిన జీవితాలకు సుపరిచితులుగా మెలుగుతున్నారని తీవ్రంగా మందలించారు. ఏ ప్రభుత్వ అధికారికైనా ఎలాంటి రాజకీయ నాయకునికైనా ఏ విధమైన ప్రజాప్రతినిధికైనా ఎలాంటి ప్రభుత్వ నాయకు కైనా సలహాలు సూచనలు చేసేవారు ఉత్తములైతే ప్రభుత్వాలు ఆదర్శవంతంగా నడవగలవని ప్రభుత్వ కార్యాలయాలు కేవలం బాధ్యతయుతమైన విలువలకు మాత్రమే కట్టుబడి ఉండేవారని కానీ వాటికి విభిన్నమైన రీతిలో వ్యతిరేకపరమైన సలహాలు చేసేవారు సమాజంపై వ్యవస్థలపై వాళ్ళ వ్యక్తిగత కక్షలను కసిధీర అమలుపరచుకోవడం కోసం తప్పుడు సలహాలను తప్పుడు సూచనలను అందిస్తూ అదుపుతప్పిన ఆచారాలను, ప్రభుత్వ వ్యతిరేక విధివిధానాలను, సాధారణ ప్రజలను అణిచివేయడం కోసం ఉపయోగించే సూచనలను అధికారికంగా అమలు పరచడం కోసం పలువిదాల ప్రత్యక్షపు పరోక్షపు సూచనలు సలహాలు చేస్తుండడం వలన మొద్దుబారిన నాయకులైన, మొద్దుభారిన అధికారులైన మొద్దుబారిన ప్రజా ప్రతినిధులైన అబద్దాలతో రెచ్చిపోతూ బహిరంగంగానే వాళ్ల వ్యక్తిగత జీవితాలను అభాసపాలు చేసుకుంటూ చుట్టుపక్కల వ్యక్తుల మాటలతో చట్టాలను న్యాయస్థానాలను తప్పుదారి పట్టిస్తుండడమే కాకుండా అధికారిక హోదాలోని ఆధారాలను అందనంత రహస్యంగా దాస్తూ భరించరాని అరాచకాలకు పాల్పడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు. ముఖ్యంగా ప్రభుత్వ వ్యవస్థల పైన ప్రజలకు నమ్మకం లేకుండా పోతుందని అధికారులు కావలసినంత దోచుకోవడానికి ఉత్చుకత చూపుతున్నారు తప్ప వ్యవస్థలపై ఏమాత్రం గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. అల్ప సంతోషమైన అధికార పదవులను అడ్డం పెట్టుకుంటూ వ్యవస్థలను చెప్పు చేతుల్లోనికి తీసుకొని శాసిస్తున్నారని తీవ్రంగా మందలించారు. అధికార పదవులపై ఉన్న శ్రద్ధ ప్రభుత్వ వ్యవస్థలను కాపాడుకొని బాగుపరచుకుందామనే మనస్తత్వం ఏ ఒక్కరికి లేకుండా పోతుందన్నారు. అసాశ్వతమైన పదవులను అడ్డం పెట్టుకొని వ్యవస్థలలోని ఆధారాలను మాయం చేస్తూ రహస్యంగా దాస్తూ చెప్పలేనంత అవినీతికి పాల్పడడం ఒకెత్తైతే అధికార పదవులలో రాజకీయ పదవులలో సొంత సామాజిక వర్గాలకు పెద్దపీట వేస్తూ పెద్ద స్థాయిలో ఉన్న అధికారులు అటు వ్యవస్థలను ఇటు రాజకీయాలను పూర్తిగా శాసిస్తున్నారని ఏ ప్రభుత్వం వచ్చిన ప్రభుత్వ వ్యవస్థల తీరు మారకపోతుండడం వల్ల ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా పడిపోతున్నాయని దానికి తోడుగా ప్రభుత్వాలు ఇలాంటి అవినీతి అధికారులను ఉన్నతమైన అధికార పదవులలో కొనసాగిస్తూ ఆదర్శవంతమైన ప్రభుత్వ వ్యవస్థలను అదుపుతప్పిస్తున్నారని దాని మూలంగానే ప్రభుత్వాలు కూడా ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనను పూర్తిగా విడమరచి చాలా సందర్భాల్లో టైంపాస్ కోసం రాజకీయాలు చేస్తున్నట్లుగా కనిపిస్తుందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలైన రాజకీయ వ్యవస్థలైన ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగించడం కోసం ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నట్లుగా ప్రతి చోట కనిపిస్తున్న అభివృద్ధి వెనుకబాటుతనం పక్కగా చూపిస్తుందన్నారు. అన్ని వ్యవస్థలు అక్రమ మార్గంలో నడుస్తూ ఉంటే ప్రజలకు మేలు ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. మొత్తం మీదుగా ప్రభుత్వ అధికారులు అంటేనే అబద్ధాల కోరులుగా అసమర్థపు అధికారులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారని తీవ్రంగా విమర్శించారు. అదుపుతప్పుతున్న ఆదర్శాన్ని కాపాడడం కోసం ఎక్కడో ఒకచోట నిజాయితీపరులు ఉంటున్నప్పటికిని వాళ్ల సామర్థ్యం అవినీతి అక్రమార్కుల ముందు పనిచేయలేకపోతుందని అదే సమయంలో అణిచివేయబడుతుందని బలంగా చెప్పారు. పేదవాళ్లకు సేవ చేయడం ఏమో గాని ప్రభుత్వ వ్యవస్థలన్ని పరిపాలన వ్యతిరేకతకు బానిసలు చేయడం కోసమే మొగ్గుచూపుతున్నట్లుగా కనిపిస్తుందన్నారు.

## నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

**గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు కౌమార దశ బాలికలు తప్పనిసరి : జిల్లా వైద్యాధికారులు**

మార్చి 08 జైభీమ్ ప్రతినిధి: (వరంగల్)

తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్‌కు అనుగుణంగా, కలెక్టర్--జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు హెచ్‌పీవీ (హెచ్ వి పి) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆదివారం ప్రారంభించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 14 సంవత్సరాల పైబడిన వారు మరియు 15 సంవత్సరాల లోపు కౌమార దశలో ఉన్న బాలికలకు హెచ్‌పీవీ టీకా ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ టీకా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి కౌమార దశ బాలిక తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును పొందవచ్చని సూచించారు. వరంగల్ జిల్లాలో ఈ టీకా కోసం మొత్తం 9,824 మంది అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, సీకేఎం, ఎంజీఎం వరంగల్, వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రుల్లో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా రొటీన్ వ్యాక్సినేషన్ కార్యక్రమం ద్వారా ఈ సేవలుఅందించనున్నట్లు తెలిపారు. ప్రజలు వైద్య ఆరోగ్య శాఖ అందించే అవగాహనను ఉపయోగించుకొని వ్యాధి నిరోధక టీకాలు స్వచ్ఛందంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆసుపత్రిలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నర్సంపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న సుమారు 33 మంది మహిళా సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహిళలు మానవ జాతి మనుగడ, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించడం సమాజాన్ని గౌరవించినట్లేనని అన్నారు. జిల్లా డిప్యూటీ ఇమ్యూనైజేషన్ మరియు హెచ్‌పీవీ వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ మొదటి రోజే 20 మంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, వైద్యాధికారులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన ఫిరాయింపు ఎమ్మెల్యేలపై విచారణ

**కడియం, దానంల కేసుల్లో తీర్పు రిజర్వ్**
**సుప్రీంకోర్టు ఆదేశాలతో విచారణ ముగించిన స్పీకర్**
**8 మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్ ఇచ్చిన స్పీకర్**
**కడియం, దానంల భవితవ్యంపై ఉత్కంఠ**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణలో ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం క్లైమాక్స్ కు చేరుకుంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పక్షాన చేరిన పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈరోజు తుది విచారణ ముగించారు. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగుస్తుండటంతో స్పీకర్ తీసుకున్న నిర్ణయం కీలకంగా మారింది. ఇందులో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్ ఇచ్చిన స్పీకర్, వారిపై ఉన్న పిటిషన్లను కొట్టివేశారు. అయితే, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కేసుల్లో మాత్రం తీర్పును రిజర్వ్ చేశారు. వీరిద్దరి భవితవ్యంపై స్పీకర్ ఏ క్షణమైనా తుది తీర్పు

## హనుమకొండ జిల్లాను మోడల్ సిటీగా అభివృద్ధి చేస్తాం

**జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్ పాయ్**



హన్మకొండ, 08 మార్చి 2026(జై భీమ్ న్యూస్)

హనుమకొండ జిల్లాను మోడల్ సిటీగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ తెలిపారు. ఆదివారం కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో కలిసి దేవన్నపేట, గోపాలపూర్, ఉనికిచెర్ల, ధర్మసాగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా "మా సిటీ" వెంచర్ పరిసర ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన ఫ్యూచర్ సిటీ హౌసింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించారు. రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, పార్కులు వంటి మౌలిక వసతులను సమగ్రంగా కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. యువతకు ప్రోత్సాహం కలిగించే విధంగా అత్యాధునిక స్పోర్ట్స్ హబ్ ఏర్పాటు చేయడం, పర్యావరణ హిత ఈకో పార్క్ నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించడం వంటి అంశాలపై చర్చించారు. క్రీడా మైదానాలు, వాకింగ్ ట్రాక్‌లు, గ్రీన్ జోన్‌ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే ధర్మసాగర్ పరిసరాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి, సరస్సు సుందరీకరణ, లైటింగ్, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు సంబంధించిన సమగ్ర ప్రతిపాదనలు త్వరితగతిన సిద్ధం చేసి, పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ పర్యటనలో కుడా పీవో అజిత్ రెడ్డి సహా రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## రూ.14 కోట్ల ఆస్తి కంచి పీఠానికి.. ఆదర్శంగా నిలిచిన ఖమ్మం ఉపాధ్యాయుడు

**భార్య పోషణకు ఇల్లు, రూ.20 లక్షలు కేటాయించిన కిలారు రామకోటేశ్వరరావు**
**తన గ్రామానికి పాఠశాల, ఆలయాల నిర్మాణాలకు భూములిచ్చిన దాత**
**శుక్రవారం కన్నుమూసిన ఉదారమూర్తి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

ఓ సామాన్య ఉపాధ్యాయుడు తన యావదాస్తిని సమాజానికి అంకితం చేసి, అందరికీ ఆదర్శంగా నిలిచి కన్నుమూశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు కిలారు రామకోటేశ్వరరావు (85), తన రూ.14 కోట్ల విలువైన ఆస్తిని దైవకార్యానికి అప్పగించి తుదిశ్వాస విడిచారు. రామకోటేశ్వరరావు దంపతులకు సంతానం లేదు. దీంతో తన కష్టార్జితమైన 14 ఎకరాల వ్యవసాయ భూమి, రెండు ఇళ్లు, ఒక ఫంక్షన్ హాల్‌ను తమిళనాడులోని కంచి పీఠానికి చెందేలా వారం క్రితమే రిజిస్ట్రేషన్ పూర్తిచేశారు. తన భార్య సైదమ్మ జీవనాధారం కోసం ఒక ఇల్లు, రూ.20 లక్షల నగదు కేటాయించి, మిగిలిన సంపదనంతా పీఠానికి అప్పగించారు. రామకోటేశ్వరరావు దానకర్ణుడే కాదు, తన సొంత గ్రామ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించారు.

# దత్తగురు శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర గిరి మహారాజ్ ఆధ్వర్యంలో హన్మకొండలో దివ్య మహా శాంతి యజ్ఞం





**నాగసాధువుల ఆశీస్సులతో దేశశాంతి కోసం 500 హోమగుండాల మహాకార్యక్రమం**

**హన్మకొండ, 08 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హన్మకొండ నగరం ఆధ్యాత్మిక ప్రకాశంతో నిండిన అపూర్వ క్షణాలను సాక్ష్యంగా నిలిపింది. కుటుంబ క్షేమం, దేశ శాంతి, ప్రపంచ మానవాళి శ్రేయస్సు కోసం 500 హోమగుండాలతో అంగరంగ వైభవంగా నిర్వహించిన మహా శాంతి హోమం భక్తుల హృదయాలను లోతుగా స్పృశించింది. వేద మంత్రోచ్చారణల గంభీర నాదం మధ్య యజ్ఞవేదిక దివ్య కాంతులతో ప్రకాశించి, భక్తి పారవస్యంతో ప్రజలు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. ఈ మహా కార్యక్రమం హయాగ్రీవచారి గ్రౌండ్ లో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. తెల్లవారుజామున గణపతి పూజతో ప్రారంభమైన కార్యక్రమం పుణ్యాహవాచనం, కలశ స్థాపనతో మరింత పవిత్రతను సంతరించుకుంది. రాష్ట్రం నలుమూలల నుంచి విచ్చేసిన వేద పండితులు, ఋత్వికులు 500 హోమగుండాల వద్ద హోమాలు నిర్వహించగా, కుటుంబ సమేతంగా కూర్చున్న భక్తులు సమిష్టిగా దేశ శాంతి కోసం ప్రార్థనలు చేశారు. దాదాపు 3,500 మంది భక్తులు పాల్గొని యజ్ఞానికి అపూర్వ వైభవం తీసుకొచ్చారు. దత్తగురు శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర గిరి మహారాజ్ ఆధ్వర్యంలో నాగసాధువుల దర్శనం ఈ మహాయజ్ఞానికి విశేష ఆకర్షణగా నిలిచింది. హన్మకొండలో తొలిసారిగా నాగసాధువుల సమక్షంలో హోమాలు జరగడం భక్తులకు అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించింది. నాగసాధువుల ఆశీస్సులు పొందేందుకు వేలాది మంది క్రమపద్ధతిలో నిలబడి దైవానుగ్రహాన్ని స్వీకరించారు. వారి దివ్య సాన్నిధ్యం యజ్ఞానికి గంభీరతను, భక్తులకు ఆత్మీయానందాన్ని అందించింది. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర గిరి మహారాజ్ సందేశమిస్తూ, "ప్రపంచ శాంతి ప్రతి కుటుంబం నుంచే ప్రారంభమవుతుంది. యజ్ఞం అనేది సమిష్టి సంకల్పానికి ప్రతీక. మనం కలసి ప్రార్థించినప్పుడు సమాజంలో సత్సంకల్పాలు, ఐక్యత పెరుగుతాయి," అని పేర్కొన్నారు. యువత ధార్మిక విలువలను ఆచరించి సమాజానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. నిర్వహించిన పూర్ణాహుతి వేడుకలు భక్తి ఉత్సాహాన్ని మరింత పెంచాయి. హోమాగ్నికి నైవేద్యాలు సమర్పించి దేశ శాంతి, ప్రజల ఆయురారోగ్యాలు, ప్రపంచ శ్రేయస్సు కోసం సమిష్టి ప్రార్థనలు చేశారు. హారతుల వెలుగులో యజ్ఞవేదిక ఒక దివ్య దృశ్యంగా మారింది. అనంతరం అన్నప్రసాదం పంపిణీ చేయగా భక్తుల ముఖాల్లో ఆనందం, సంతృప్తి స్పష్టంగా కనిపించింది. గ్రేటర్ వరంగల్ ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి వచ్చిన భక్తులు కూడా ఈ మహాయజ్ఞంలో పాల్గొన్నారు. డాక్టర్ గోకారపు రాము, సాయి చరణ్, కౌశిక్, రాములు, కునమల్ల అనిత, సాయిలు, వాసవి నరేష్, చెట్లపల్లి నరేందర్, ఈఓ అనురాధ, విజయకుమారి, సుఖదా, పానుగంటి రాధిక రాజేశ్వర్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమ విజయవంతానికి కాందారి ఉమా సాగర్, అంకేశ్వరపు సునంద రాంచందర్ రావు, సుకన్య అనిల్ కాందారి, తంగేళ్లపల్లి శ్రీదేవి సాంబమూర్తి, రత్నమాల శ్రీనివాస్, అరుణ పూర్ణచందర్, రాచర్ల కుమార్, భాను, వాసవి నరేష్ తదితర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేశారు. వేద ఘోషలు, సమిష్టి ప్రార్థనలు, నాగసాధువుల ఆశీస్సులతో జరిగిన ఈ మహా శాంతి హోమం హన్మకొండ చరిత్రలో చిరస్మరణీయ ఆధ్యాత్మిక ఘట్టంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. సమాజంలో శాంతి, ఐక్యత, ధార్మిక చైతన్యం పెంపొందించడంలో ఇలాంటి మహాయజ్ఞాలు మహత్తర పాత్ర పోషిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.

# హనుమకొండలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

**- 14-15 ఏళ్ల బాలికలకు ఉచిత టీకా**

**హన్మకొండ, 8 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలని హనుమకొండ నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కలిసి ప్రారంభించారు. అనంతరం బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందజేసి, వ్యాక్సినేషన్ ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు నాలుగు వేల రూపాయల వరకు ఖర్చయ్యే ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పేద కుటుంబాల బాలికలకు ఉచితంగా అందించడం శ్లాఘనీయమన్నారు. తల్లుల కమిటీలు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సంఘాలు, కార్పొరేషన్ సిబ్బంది గర్భాశయ క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను విజయవంతం చేయాలని ఆమె కోరారు. ప్రస్తుతం మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాక్సిన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఈ టీకాను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు అవగాహనతో ముందుకు వచ్చి తమ పిల్లలకు టీకా ఇప్పించడం అభినందనీయమన్నారు. వ్యాక్సిన్‌కు ముందు తల్లిదండ్రుల అనుమతి పత్రాన్ని తప్పనిసరిగా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండ, పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో టీకా అందుబాటులో ఉందని, దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. 2006 నుంచే ఈ టీకా ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉందని గుర్తుచేశారు. డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో 7,000 మందికి పైగా బాలికలను గుర్తించినట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు లోనవకుండా ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. మొదటి రోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండలో 17 మంది బాలికలకు, పరకాలలో 12 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డీటీసీఓ డాక్టర్ హిమబిందు, ఇంచార్జ్ డీఐఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మానస రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ గీత, డెమో వి. అశోక్ రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్, జీఎంహెచ్, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# కామారెడ్డిలో ముగ్గురు చిన్నారుల అదృశ్యం కేసులో వీడిన మిస్టరీ

**ఆర్థిక ఇబ్బందులతో ముగ్గురు కూతుళ్లను చెరువులో తోసి చంపిన తండ్రి**

**తెలంగాణలోని కామారెడ్డి పట్టణంలో ఈ దారుణ ఘటన**

**పిల్లలు కనబడటం లేదంటూ పోలీసులకు తప్పుడు ఫిర్యాదు**

**అనుమానంతో విచారించగా నేరాన్ని అంగీకరించిన నిందితుడు ఇస్మాయిల్**

**నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులు**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



తెలంగాణలోని కామారెడ్డి పట్టణంలో ముగ్గురు పిల్లల అదృశ్యం కేసులో మిస్టరీ వీడింది. ఆర్థిక ఇబ్బందులు భరించలేక కన్న తండ్రే తన ముగ్గురు కుమార్తెలను చెరువులో తోసి చంపేశాడు. ఈ ఘటనలో షిఫత్ (8), అయత్ (7), మరియం (5) అనే ముగ్గురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. నిందితుడైన తండ్రి, ఆటో డ్రైవర్ ఇస్మాయిల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం ఏఎస్పీ చైతన్య రెడ్డి మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. శనివారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఇస్మాయిల్ తన భార్యతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వచ్చి, ఉదయం 10 గంటల నుంచి తన ముగ్గురు కూతుళ్లు కనిపించడం లేదని ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సోషల్ మీడియాలో బాలికల ఫోటోలు షేర్ చేసి గాలింపు చేపట్టారు. విచారణలో భాగంగా, పిల్లలను అల్పాహారం కోసం హోటల్‌కు తీసుకెళ్లి తర్వాత వదిలేశానని ఇస్మాయిల్ చెప్పాడు. అయితే, ఎక్కడ వదిలేశాడనే విషయంపై పొంతనలేని సమాధానాలు ఇవ్వడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. సీసీటీవీ ఫుటేజ్, నిందితుడి ఫోన్ కాల్ రికార్డులను పరిశీలించిన అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని గట్టిగా విచారించగా, తానే వారిని పెద్దచెరువులో తోసి చంపినట్లు అంగీకరించాడు. దాదాపు రూ. 5 లక్షలకు పైగా అప్పులు ఉన్నాయని, వాటిని తీర్చలేక, పిల్లలను పోషించలేక ఈ దారుణానికి పాల్పడినట్లు ఇస్మాయిల్ పోలీసుల ఎదుట ఒప్పుకున్నాడు. నిందితుడి భార్య షబీనా కూలి పనులకు వెళ్లిన సమయంలో ఈ ఘాతుకం జరిగింది. గజ ఈతగాళ్ల సహాయంతో పోలీసులు శనివారం రాత్రి ఇద్దరి, ఆదివారం ఉదయం మరొకరి మృతదేహాన్ని వెలికితీశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతడికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కేసులో లోతైన విచారణ కోసం నిందితుడిని పోలీస్ కస్టడీకి కోరతామని ఏఎస్పీ తెలిపారు.

# హసన్‌పర్తిలో పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వల గుట్టు రట్టు

## రైస్ మిల్‌పై అర్ధరాత్రి దాడి, ఇద్దరు అరెస్ట్



**హన్మకొండ, 08 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో పీడీఎస్ (పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్) బియ్యం అక్రమంగా నిల్వ చేస్తున్న వ్యవహారం బయటపడింది. వెంకటేశ్వర రైస్ మిల్‌లో భారీగా రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో హసన్‌పర్తి పోలీసులు అర్ధరాత్రి దాడి చేసి ఇద్దరిని అరెస్ట్ చేశారు. హసన్‌పర్తి ఇన్స్పెక్టర్ వి. చేరాలు వివరాల ప్రకారం, పై అధికారుల ఆదేశాల మేరకు రాత్రి 10.30 గంటల సమయంలో ఎస్ఐ ఎస్. రవి సిబ్బంది బావుసింగ్, దేవేందర్, కరుణాకర్, నాగరాజుతో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ సమయంలో వచ్చిన నమ్మదగిన సమాచారం ఆధారంగా తెల్లవారుజామున సుమారు 1.00 గంటల సమయంలో ముచ్చర్ల గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్‌పై అకస్మాత్తుగా దాడి చేశారు. దాడిలో మిల్‌కు చెందిన అనుగొం రమేష్ (63, ముచ్చర్ల) మరియు నూక రాజేంద్రప్రసాద్ (53, ఎర్రగట్టుగుట్ట)లను అదుపులోకి తీసుకున్నారు. గోదాములో తనిఖీలు నిర్వహించగా 65.70 క్వింటాళ్ల (146 బస్తాలు) పీడీఎస్ బియ్యం నిల్వ ఉంచినట్లు గుర్తించారు. స్వాధీనం చేసిన బియ్యం విలువ సుమారు రూ. 2.30 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. విచారణలో నిందితులు పీడీఎస్ బియ్యాన్ని కిలోకు రూ. 10 చొప్పున కొనుగోలు చేసి, రూ. 35కు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారని ఇన్స్పెక్టర్ వెల్లడించారు. ప్రభుత్వ పథకాల ద్వారా పేదల కోసం అందించే రేషన్ బియ్యాన్ని అక్రమంగా దారి మళ్లించి లాభాపేక్షతో విక్రయిస్తున్నట్లు తేలింది. ఈ బియ్యాన్ని సరఫరా చేసినవారిగా చిత్తారి ఎర్రగట్టు, సిరిగిరి తిరుపతి, సిరిగిరి నాగరాజు పేర్లు వెల్లడించారని తెలిపారు. సీజ్ చేసిన బియ్యంపై పంచనామా నిర్వహించి సివిల్ సప్లై అధికారులకు అప్పగించామని, నిందితులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఇన్స్పెక్టర్ వి. చేరాలు తెలిపారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై కఠిన చర్యలు కొనసాగిస్తామని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# మహిళా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అంబాలా గ్రామంలో ఘనంగా ఉచిత కంటి వైద్య శిబిరం



**హన్మకొండ, 08 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

మహిళా అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబాలా గ్రామంలో ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ బోయిని శ్రావణ్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ నాయకులు గంద్రకోట అనిల్, గంద్రకోట శ్రావణ్, గంధసిరి రజినీకాంత్ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టబడింది. గ్రామ మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రముఖ వైద్య సంస్థ అయిన వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వైద్య బృందాన్ని ఆహ్వానించి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరంలో అంబాలా గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొని కార్యక్రమానికి తమ మద్దతు తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణ సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో కంటి సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని వివరించారు. ఈ శిబిరానికి అంబాలా గ్రామ మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్యులు కంటి చూపు లోపాలు, ముత్యబిందు లక్షణాలు, కంటి ఒత్తిడి, అలర్జీలు వంటి సమస్యలపై సమగ్ర పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు, తదుపరి చికిత్సపై సూచనలు అందించారు. కొన్ని కేసులను మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ ఉచిత కంటి వైద్య శిబిరం గ్రామంలో విశేష స్పందన పొందింది. గ్రామస్థులు, మహిళలు నిర్వాహకులకు, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలు తరచుగా నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కమలాపూర్ పీహెచ్‌సీలో మెగా వైద్య శిబిరం



**కమలాపూర్, 08 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మార్చి 9వ తేదీన కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో విస్తృత స్థాయి ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను వారి గ్రామాలకే చేరువ చేయడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశంగా అధికారులు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరంలో అసంక్రామ్య వ్యాధుల (నాన్ – కమ్యూనికేబుల్ డిసిసెస్)పై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత సమస్యలు, కిడ్నీ సంబంధిత వ్యాధులు వంటి దీర్ఘకాలిక రోగాల స్క్రీనింగ్ నిర్వహించబడుతుంది. అదేవిధంగా ప్రస్తుత సీజన్‌లో వ్యాప్తి చెందే జ్వరాలు, వైరల్ ఇన్ఫెక్షన్లు తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు కూడా చేపడతారు. ప్రజలకు వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, శుభ్రత, వ్యాధి నిరోధక చర్యలపై వైద్యులు మార్గనిర్దేశం చేస్తారు. ఈ శిబిరానికి వరంగల్‌లోని ఎంజిఎం హాస్పిటల్ నుండి ప్రత్యేక నిపుణులైన వైద్య బృందం విచ్చేసి సేవలు అందించనుంది. స్త్రీరోగ నిపుణులు, బాల వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్లు, కంటి వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు తదితర విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని రోగులను పరీక్షించనున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు పిల్లలకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించబడతాయి. అవసరమైన అన్ని ప్రాథమిక ల్యాబ్ పరీక్షలు, రక్త పరీక్షలు, షుగర్ పరీక్షలు, బీపీ పరీక్షలు తదితర నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించబడతాయి. తీవ్రమైన సమస్యలు గుర్తించిన రోగులను ఉన్నత స్థాయి వైద్య చికిత్స కోసం సంబంధిత ఆసుపత్రులకు రిఫర్ చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యమే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.

## టాలీవుడ్ హీరో బెల్లంకొండ శ్రీనివాస్ నిశ్చితార్థం

**అమ్మాయిది హైదరాబాదే!**
**ఓ ఇంటివాడు కాబోతున్న హీరో బెల్లంకొండ శ్రీనివాస్ నిశ్చితార్థం**
**హైదరాబాద్‌కు చెందిన కావ్య రెడ్డితో ఎంగేజ్‌మెంట్**
**వేడుకకు హాజరైన బోయపాటి, సంయుక్త మీనన్**
**సోషల్ మీడియాలో వైరల్ అయిన వీడియోలు**
**న్యాయవాదుల కుటుంబానికి చెందిన వధువు అని ప్రచారం**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఆయన తన బ్యాచిలర్ జీవితానికి ముగింపు పలుకుతూ నిశ్చితార్థం చేసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన కావ్య రెడ్డి అనే యువతితో ఆదివారం ఆయన ఎంగేజ్‌మెంట్ ఘనంగా జరిగింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య జరిగిన ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. దర్శకుడు బోయపాటి శ్రీను, హీరోయిన్ సంయుక్తా మీనన్ హాజరై కాబోయే జంటను ఆశీర్వదించారు. వీరితో పాటు అనిల్ రావిపూడి, విజయ్ కనకమేడల వంటి దర్శకులు, నిర్మాతలు కూడా ఈ ప్రైవేట్ వేడుకలో పాల్గొన్నట్టు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక కాబోయే వధువు కావ్య రెడ్డి వివరాల కోసం నెటిజన్లు ఆరా తీస్తున్నారు. ఆమె సినీ రంగానికి చెందిన వారు కాదు. కావ్య హైదరాబాద్‌లోనే ఉన్నత విద్యావంతుల కుటుంబానికి చెందిన అమ్మాయి. ఆమె తాతయ్య జడ్జిగా, తండ్రి న్యాయవాదిగా పనిచేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయంపై బెల్లంకొండ కుటుంబం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'అల్లుడు శీను' చిత్రంతో హీరోగా పరిచయమైన శ్రీనివాస్, 'రాక్షసుడు' వంటి విజయాలతో గుర్తింపు పొందారు. ఇటీవల 'కిష్కింధపురి' సినిమాతో మంచి హిట్ అందుకున్నారు. ప్రస్తుతం ఆయన 'హైందవ', 'టైసన్ నాయుడు' చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. త్వరలోనే వీరి వివాహ తేదీపై అధికారిక ప్రకటన వెలువడుతుందని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

**యుజిడి నిధుల కేటాయింపుపై కృతజ్ఞతలు తెలిపిన ప్రజాప్రతినిధులు**






**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

వరంగల్ త్రినగరాలు అయిన వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ (యు జి డి) నిర్మాణానికి భారీ స్థాయిలో నిధులు కేటాయించిన నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల సమయంలో త్రినగరాల అభివృద్ధి కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు రూ.5257.20 కోట్ల భారీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ కడియం కావ్య , వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేలు , కడియం శ్రీహరి,రేవూరి ప్రకాష్ రెడ్డి, కేఆర్ నాగరాజు శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, నాడు ఎన్నికల్లో వరంగల్ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చాలని ముఖ్యమంత్రిని కోరడం నేడు నిధులు మంజూరు చేసి పనులకు పరిపాలన పరమైన అనుమతులు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాపై అమితమైన నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజలకు నిలబెట్టుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కీలకమైందని తెలిపారు. చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో నిధులు కేటాయించడం సంతోషకరమని పేర్కొన్నారు. జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆధునిక మౌలిక వసతులు అత్యవసరమని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ అమలులోకి వస్తే నగరాల్లో పారిశుధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు ప్రజలకు ఆరోగ్య పరిరక్షణలో కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వరంగల్ అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందని, భవిష్యత్తులో నగరాన్ని ఆధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసే దిశగా ఇది కీలకమైన అడుగుగా నిలుస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరఫున ముఖ్యమంత్రి కి ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త హంగులతో తెలంగాణ శాసన మండలి భవనం ప్రారంభం

**తెలంగాణ శాసన మండలి నూతన భవనాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**
**అసెంబ్లీ ప్రాంగణంలోని పాత అసెంబ్లీ బిల్డింగ్‌లో ఇకపై మండలి సమావేశాలు**
**రూ.30 కోట్లతో పాత భవనాన్ని ఆధునీకరించిన ప్రభుత్వం**
**ఈసారి బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే నిర్వహణ**
**ఒకే ప్రాంగణంలో ఉభయ సభలు ఉండేలా రేవంత్ సర్కార్ నిర్ణయం**






**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

తెలంగాణ శాసనసభ ప్రాంగణంలోని చారిత్రక పాత అసెంబ్లీ భవనం ఇకపై శాసన మండలి (లెజిస్లేటివ్ కౌన్సిల్)గా సేవలు అందించనుంది. అత్యాధునిక హంగులతో ఆధునీకరించిన ఈ భవనాన్ని ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాలు ఈ కొత్త భవనంలోనే జరగనున్నాయి. నిజాం కాలం నాటి ఇండో-సార్సెనిక్ వాస్తుశైలిలో నిర్మితమైన ఈ భవనంలో గతంలో హైదరాబాద్ రాష్ట్ర అసెంబ్లీ, ఆ తర్వాత ఉమ్మడి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరిగేవి. 2014 రాష్ట్ర విభజన తర్వాత దీనిని ఏపీ అసెంబ్లీకి కేటాయించారు. అయితే ఏపీ అసెంబ్లీ అమరావతికి తరలివెళ్లడంతో ఈ భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, అసెంబ్లీ మరియు కౌన్సిల్ రెండూ ఒకే ప్రాంగణంలో ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు ఈ హెరిటేజ్ భవనాన్ని పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఆగాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ (ఏకేటీసీ) సహకారంతో రూ.30 కోట్లతో 18 నెలల పాటు ఈ పనులు సాగాయి. ఇందులో అధునాతన డ్రైనేజీ, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. సీఎం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్ కోసం ప్రత్యేక ఛాంబర్లు, మీడియా హాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ భవనం పార్లమెంట్ తరహాలో ఎంతో అద్భుతంగా ఉందని, సభ్యులకు అన్ని సౌకర్యాలు కల్పించామని మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. 2018 నుంచి ఇప్పటివరకు జూబ్లీహాల్‌లో మండలి సమావేశాలు జరుగుతుండగా, ఇకపై ఆ హాల్‌ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు వినియోగించనున్నారు. అలాగే ఉభయ సభల సంయుక్త సమావేశాల కోసం కొత్త సెంట్రల్ హాల్ నిర్మించే యోచనలో కూడా ప్రభుత్వం ఉంది.

## వరంగల్ జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం

**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిబ్బంది సన్మానం**



**వరంగల్, 08 మార్చి 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్‌కు అనుగుణంగా, కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి. సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, నర్సంపేటలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేట సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ప్రజలను ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ, 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు హెచ్‌పీవీ టీకాను అందజేస్తామని తెలిపారు. ఈ వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణలో కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. అర్హత కలిగిన ప్రతి కౌమార దశలో ఉన్న ఆడపిల్ల తప్పనిసరిగా ఈ టీకా తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన భవిష్యత్తును పొందవచ్చని సూచించారు. వరంగల్ జిల్లాలో ఈ వయస్సు గల మొత్తం 9,824 మంది బాలికలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, నర్సంపేటతో పాటు సీకేఎం హాస్పిటల్, ఎంజిఎం హాస్పిటల్, ఏరియా హాస్పిటల్, వర్ధన్నపేటలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా రొటీన్ ఇమ్యునైజేషన్ కార్యక్రమం ద్వారా ఈ సేవలు అందించబడతాయని వెల్లడించారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని వ్యాధి నిరోధక టీకాలు స్వచ్ఛందంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నర్సంపేటలో సేవలందిస్తున్న దాదాపు 33 మంది సిబ్బందిని ఘనంగా శాలువాలతో సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. మహిళలు మానవ జాతి మనుగడ, అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారిని గౌరవించడం అంటే సమాజాన్ని గౌరవించినట్టేనని కొనియాడారు. జిల్లా డిప్యూటీ ఇమ్యునైజేషన్, హెచ్‌పీవీ వ్యాక్సిన్ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ, ఆదివారం 20 మంది బాలికలు హెచ్‌పీవీ టీకా తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నర్సంపేట ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రవీణ్, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిషన్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రకాష్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా




## 'దండోరా' ఇక్కడితో ఆగే సినిమా కాదు: థాంక్యూ మీట్‌లో నటుడు శివాజీ

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన 'గద్దర్ అవార్డులు 2025'లో 'దండోరా' చిత్రం తన సత్తాను చాటింది. ఉత్తమ చిత్రం సహా మొత్తం మూడు విభాగాల్లో ఈ సినిమా పురస్కారాలను గెలుచుకుంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఆదివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశం (థాంక్యూ మీట్) నిర్వహించి, ప్రభుత్వానికి, జ్యూరీకి కృతజ్ఞతలు తెలియజేసింది. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహించారు. శివాజీ, నవదీప్, నందు, బిందు మాధవి ప్రధాన పాత్రలు పోషించారు. ఈ కార్యక్రమంలో నటుడు శివాజీ మాట్లాడుతూ.. "మా 'దండోరా' చిత్రాన్ని గుర్తించి అవార్డులు ఇచ్చిన జ్యూరీకి, తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఎన్టీఆర్ గారు వేసిన ట్వీట్‌తో ఈ చిత్రం తెలుగు వారందరికీ దగ్గరైంది. ఈ చిత్రంలో అవకాశం ఇచ్చిన నిర్మాత బెన్నీ గారికి కృతజ్ఞతలు. ఇది తెలుగువాళ్ల ప్రతిభను, సత్తాను చాటే చిత్రం. ఈ సినిమాలోని పాత్ర కోసం, లుక్ కోసం చాలా రాత్రులు కేవలం రెండు, మూడు గంటలే నిద్రపోయేవాడిని. నటన నాకు దైవంతో సమానం. ఈ సినిమా ఇక్కడితో ఆగిపోయేది కాదు, మున్ముందు ఇంకా చాలా అవార్డులు వస్తాయని గట్టిగా నమ్ముతున్నాను" అని ధీమా వ్యక్తం చేశారు. దర్శకుడు మురళీకాంత్ మాట్లాడుతూ.. "కొత్త దర్శకుడినైనా నన్ను నమ్మి, నాకు మద్దతుగా నిలిచిన నా టీమ్‌కు థాంక్స్. శివాజీ గారి వల్లే ఈ చిత్రం ఈ స్థాయికి వచ్చింది. ఆయన ఎంతో సహకరించారు, కనీసం క్యారవ్యాన్ కూడా అడగలేదు. ఆయనలాంటి గొప్ప నటులు మనకు ఎంతో అవసరం. ఈ సినిమా చూసి ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్‌లు వ్యక్తిగతంగా ఫోన్ చేసి అభినందించారు. ఇలాంటి గుర్తింపు మాకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని అన్నారు. సంగీత దర్శకుడు మార్క్ కె రాబిన్ మాట్లాడుతూ.. "చిన్నప్పటి నుంచి గద్దర్ అన్న పాటలు వింటూ పెరిగాను. ఈ రోజు ఆయన పేరు మీద ఉత్తమ సంగీత దర్శకుడిగా అవార్డు రావడం నాకు దక్కిన పెద్ద గౌరవంగా భావిస్తున్నాను" అని తన ఆనందాన్ని పంచుకున్నారు. నిర్మాత రవీంద్ర బెనర్జీ మాట్లాడుతూ జ్యూరీ సభ్యులకు, ప్రభుత్వానికి, తమ ప్రయాణంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. నటుడు నందు మాట్లాడుతూ.. సినిమా అనేది సమష్టి కృషి అని, భవిష్యత్తులో ఉత్తమ నిర్మాత కేటగిరీని కూడా చేర్చాలని ఆకాంక్షించారు. కాస్ట్యూమ్ డిజైనర్ రేఖ, నటి మనికా రెడ్డి కూడా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొత్తంమీద, 'దండోరా' చిత్ర బృందం తమ సినిమాకు లభించిన ప్రభుత్వ గుర్తింపు పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామన్న నమ్మకాన్ని పంచుకుంది.

## మాధురి దీక్షిత్ చిన్న కుమారుడ్ని చూశారా..!

**21వ వసంతంలోకి అడుగుపెట్టిన మాధురీ దీక్షిత్ చిన్న కుమారుడు రియాన్**
**సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టిన మాధురీ, శ్రీరామ్ నేనే**
**చిన్ననాటి జ్ఞాపకాలతో ప్రత్యేక వీడియో షేర్ చేసిన స్టార్ కపుల్**
**కార్ రేసింగ్, వెయిట్ లిఫ్టింగ్, పియానో వాయిస్తూ ఆకట్టుకున్న రియాన్**
**త్వరలో 'మా బెహెన్' సినిమాతో అలరించనున్న మాధురీ దీక్షిత్**



బాలీవుడ్ ఎవర్ గ్రీన్ బ్యూటీ, 'ధక్ ధక్' గర్ల్ మాధురీ దీక్షిత్ ఇంట సంబరాలు నెలకొన్నాయి. ఆమె చిన్న కుమారుడు రియాన్ ఆదివారం 21వ ఏట అడుగుపెట్టాడు. ఈ సందర్భంగా మాధురీ దీక్షిత్, ఆమె భర్త డాక్టర్ శ్రీరామ్ నేనే తమ కుమారుడికి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రియాన్ చిన్ననాటి నుంచి ఇప్పటివరకూ ఉన్న అపురూపమైన జ్ఞాపకాలతో కూడిన ఒక వీడియోను వారు అభిమానులతో పంచుకున్నారు. ఈ వీడియోలో రియాన్ కేవలం చిన్నప్పటి అల్లరి మాత్రమే కాకుండా.. అతడిలోని ప్రత్యేక ప్రతిభను కూడా తల్లిదండ్రులు చూపించారు. కార్ రేసింగ్, వెయిట్ లిఫ్టింగ్, పియానో వాయించడం వంటి అంశాల్లో రియాన్ నైపుణ్యాన్ని చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. తమ కుమారుడి ఎదుగుదల పట్ల గర్వంగా ఉందని మాధురీ పేర్కొన్నారు. "హ్యాపీ 21st బర్త్‌డే రియాన్.. నువ్వు అద్భుతమైన యువకుడిగా ఎదగడం చూడటం మా జీవితంలో దొరికిన గొప్ప వరం. నీ భవిష్యత్తు గురించి మేము చాలా ఉత్సాహంగా ఉన్నాం" అంటూ మాధురీ ఎమోషనల్ క్యాప్షన్ రాసుకొచ్చారు. మాధురీ దీక్షిత్ 1999 అక్టోబర్ 17న డాక్టర్ శ్రీరామ్ నేనేను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత అమెరికాలో స్థిరపడిన ఈ జంటకు 2003లో మొదటి కుమారుడు అరిన్, 2005లో రియాన్ జన్మించారు. కొన్నేళ్ల పాటు గృహిణిగా ఉన్న మాధురీ, ఆ తర్వాత కుటుంబంతో సహా ముంబైకి తిరిగి వచ్చి సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించారు. ఇక సినిమాల విషయానికొస్తే.. మాధురీ త్వరలో నెట్‌ఫ్లిక్స్ వేదికగా రాబోయే 'మా బెహెన్' అనే చిత్రంలో కనిపించనున్నారు. ఇందులో తృప్తి డిమ్రి, రవి కిషన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇద్దరు కూతుళ్లను, ఇంటిని చక్కదిద్దే రేఖ అనే గృహిణి పాత్రలో మాధురీ ఇందులో నటిస్తున్నారు. నవ్వులు పూయించే ఈ ఎంటర్టైనర్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# 'భూమా దేవి' నా హృదయానికి దగ్గరైన పాత్ర: రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక మందన్న తన కెరీర్‌లో మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా ఎంతో ఉత్సాహంగా ఉన్న రష్మిక.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన 'గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులు-2025'లో ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. శనివారం వెలువడిన ఈ ఫలితాల్లో 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంలోని ఆమె అద్భుత నటనకు గాను ఈ అవార్డు దక్కింది. ఈ సందర్భంగా రష్మిక సోషల్ మీడియా వేదికగా తన ఆనందాన్ని పంచుకున్నారు. "గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ఉత్తమ నటిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది. నిజంగా కృతజ్ఞురాలిని. ఈ సినిమాలో నేను పోషించిన 'భూమా దేవి' పాత్ర నా మనసుకు ఎంతో దగ్గరైంది" అని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. తనపై నమ్మకం ఉంచిన దర్శకుడు రాహుల్ రవీంద్రన్, గీతా ఆర్ట్స్ సంస్థ, నిర్మాతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ గౌరవం దక్కడం పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు రష్మిక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది తనకు ఎంతో విలువైనదని ఆమె వ్యాఖ్యానించారు. మరోవైపు, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్ డీసీ) ఛైర్మన్ దిల్ రాజు విలేకరుల సమావేశంలో ఈ అవార్డుల విజేతలను ప్రకటించారు. 'తండేల్' చిత్రంలో అద్భుత నటనకు గాను అక్కినేని నాగచైతన్య 'ఉత్తమ నటుడు' అవార్డును గెలుచుకున్నారు. ఇదే చిత్రం 'ఉత్తమ జాతీయ సమైక్యత' చిత్రంగా కూడా నిలిచింది. ఇక అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకు 'ఉత్తమ వినోదాత్మక చిత్రం' అవార్డు లభించింది. 'ది గర్ల్‌ఫ్రెండ్' విషయానికి వస్తే.. కాలేజీలో ప్రేమలో పడిన ఒక అమ్మాయిని, ఆమె ప్రియుడు ఎలా తన అదుపులో ఉంచుకోవడానికి ప్రయత్నిస్తాడనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది.




శ్రీ సరస్వతి శిశు మందిర్ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, డా.లింగరాజు, గోనె ప్రభాకర్ రెడ్డి తదితరులు

## ఘనంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ వార్షికోత్సవం

**ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త :**

ఉప్పల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్లోని కెకెఆర్ గార్డెన్ లో జరిగిన ఈ వేడుకలకు మాజీ కార్పొరేటర్ మందముల రజితరెడ్డి, డాక్టర్ ప్రొఫెసర్ భద్రయ్య, హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డా.లింగ రాజు, సంస్కృతి ఫౌండేషన్ డైరెక్టర్ నాగ ప్రశాంతి, శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సహా కార్యదర్శి అర్ధచంద్ర ప్రకాష్ రెడ్డి, పాఠశాల ప్రధాన కార్యదర్శి ప్రసాద్, పాఠశాల అధ్యక్షులు అంకన్న గారి మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన శిశు మందిర్ పాఠశాలలో చదువుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు అచార్యులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మాతాజీ, అచార్యుల సేవలను కొనియాడారు. శిశు మందిర్ లో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఉన్నత రంగాల్లో రాణించారని పలువురు గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ పెద్దలు దుబ్బ లక్ష్మారెడ్డి, గోనె ప్రభాకర్ రెడ్డి, జెట్ట సుధాకర్, శంభు ప్రసాద్, జశ్వంత్ రెడ్డి, గుజ్జుల నర్సింహా రెడ్డి, మందుముల అంజి రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి, మార్నెని ఫణీందర్, యు.బి.చారి, దేవసాని బాలచందర్, మహిళ నేతలు మంజుల, భార్గవి, అనిత, పద్మ, అంకన్నగారి రమ, గుజ్జుల చంద్ర కళ, పలువురు అచార్యులు, మాతాజీలు, విద్యార్థులు పాల్గొన్నారు.




ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా అధ్యాపకులను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ తదితరులు

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

**ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త :**

ఉప్పల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని, తమలో ఆత్మస్థైర్యం మరియు విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇటీవల మహిళా పైలెట్లు నిర్వహించిన సాహసోపేత కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ యమున మాట్లాడుతూ మహిళలు కంప్యూటర్ రంగం, అంతరిక్ష రంగం మాత్రమే కాకుండా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. పురుషులకు సమానంగా రాజకీయ రంగంలో కూడా మహిళలు రాణించేందుకు స్ఫూర్తి, కృషి మరియు ఏకాగ్రత అవసరమని ఆమె పేర్కొన్నారు. మహిళా సాధికారిక సంస్థ సభ్యురాలు గీత మాట్లాడుతూ మహిళలు విద్యలో ముందుంటే అన్ని రంగాలలో విజయాన్ని సాధించగలరని అన్నారు. ఒక మహిళ చదువుకుంటే కుటుంబమంతా చదువుకున్నట్లేనని పేర్కొంటూ ప్రతి మహిళ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని, తన కాళ్లపై తాను నిలబడి స్వయం ఉపాధి సాధించే స్థాయికి ఎదగాలని సూచించారు. సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. తిరుపతయ్య మాట్లాడుతూ మహిళలు పుట్టుక నుంచి జీవితాంతం అనేక కష్టాలను ఎదుర్కొంటూ ముందుకు సాగుతారని అన్నారు. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించిన అంగవైకల్యంతో ఉన్న మహిళల వంటి అనేక మంది జీవితాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ, జయలలిత వంటి ప్రముఖ మహిళల జీవిత చరిత్రలను చదివి ప్రేరణ పొందాలని సూచించారు. అంతరిక్ష యాత్రికురాలు సునీత విలియమ్స్‌లా ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు మహిళలు ప్రయత్నించాలన్నారు. భారత ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దేశాన్ని సమర్థంగా నిర్వహిస్తున్నట్లే ప్రతి మహిళ కూడా తన కుటుంబాన్ని సమర్థంగా నిర్వహించే శక్తి కలిగి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మహిళల జీవితంలో ఎదురయ్యే కష్టాలను ప్రతిబింబించే పాటను ఆలపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ వెంకటేశ్వర్లు, అనూష, స్రవంతి, అనురాధ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు..



ఉప్పల్ భగాయత్ అసోసియేషన్ నేతలకు నిధుల మంజూరు పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్ రెడ్డి తదితరులు

## ఉప్పల్ భగాయత్ అభివృద్ధికి రూ.13.35 కోట్ల నిధులు : ఎంపీఆర్

**ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త :**

ఉప్పల్ భగాయత్ లో వివిధ అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం రూ.13.35 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం భగాయత్ లో చేపడుతున్న అభివృద్ధి పనుల నిధుల మంజూరు పత్రాలను అసోసియేషన్ నేతలకు అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ భగాయత్ లో రహదారుల అభివృద్ధికి రూ.9.85 కోట్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.3.50 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పనుల ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. ఉప్పల్ భగాయత్ లేఅవుట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి సహాకారంతో నిధులను మంజూరు చేయిస్తూ అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా తెలిపారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియను సైతం పూర్తి చేసి సకాలంలోనే పనులను చేపట్టేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సోమవారం ఉదయం నుంచి హెచ్ఎండీఏ లే అవుట్ లో 42 మంది పారిశుధ్య కార్మికులతో పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ. కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫర్ అసోసియేషన్ సభ్యులు వక్కంటి శ్రీనివాస్, చంద్ర శేఖర్ రెడ్డి, వంశీచందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పూజల ప్రభాకర్, బాలయ్య, రాజు, కిషన్ ముదిరాజ్, విప్లవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్లో మహిళ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ఎం. రజితరెడ్డి తదితరులు

## ఉప్పల్ లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉప్పల్ డివిజన్ ఇందిరానగర్ ప్రతిభ మాదిగ జాగృతి మహిళా సంఘం, లక్ష్మీనారాయణ కాలనీ మహిళా సంఘం రామంతాపూర్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు సామాజిక, ఆర్థికంగా రాణించేందుకు కృషి చేయాలని, వారికి తగు చేయూత అందిస్తామని తెలిపారు. రాజకీయ విభాగాలలో మహిళల విజయాలను గుర్తించి గౌరవించడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ మాదిగ జాగృతి మహిళా సంఘం అధ్యక్షురాలు చెరుకు జయమ్మ, ఉపాధ్యక్షురాలు గంజాయ్ యాదమ్మ, డప్పు సునీత, రావుల హారిక, చెరుకు లావణ్య, డప్పు మౌనిక, గారు, ఒక్కసు శిరీష, డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ, అలుగులు అనిల్, సురేష్, తోకట నరేష్, మండల తిరుపతి, గుండె రాజు, మస్క నాగేష్, మీసాల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి, బుర్ర మహేందర్ తదితరులు

## పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ : బండారు శ్రీవాణి

**రామంతాపూర్, మార్చి 8 ప్రభాతవార్త :**

పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, మహిళ దినోత్సవం రోజున వారిని సత్కరించుకోవడం అభినందనీయమని రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం మహిళా దినోత్సవం సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని సూచించారు. రాజకీయంగా, ఆర్థికంగా రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురికి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు దీటి మల్లయ్య, ముత్తినేని జగదీష్, పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.




ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు దృశ్యం

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు

**ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త :**

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీకర కూచిపూడి ఆర్ట్ అకాడమీ గురువు సుమేధ జోషి శిష్య బృందం ఆధ్వర్యంలో కూచిపుడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతో అలరించింది. ఈ సందర్భంగా వినాయక కౌతం, మూషిక వాహనా, జనుత శబ్దం, మహా గణపతిమ్, పుష్పాంజలి, కృష్ణం కలయన ఖి, గరుడ గమన, అదిగో అల్లదిగో, జతిస్వరం, మండూకాశబ్దం, తక్కువేమి మనకు, నమశ్శివాయతే, బ్రహ్మాంజలి తదితర అంశాలను కళాకారులు నిత్యా, రమ్య, ఉద్విత, గ్రీష్మ, అర్చన, పూజిత, నీరజ, సర్వమయీ, స్పందన, ఆధ్య వికాస్, జశ్విక, శ్రీలక్ష్మి, దీక్షిత శ్రీ, చైత్ర ప్రదర్శించి మెప్పించారు. గూడెపు నర్సింగ రావు, నికిత ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను సత్కరించారు.




ఉప్పల్‌లో అంగన్ వాడి కేంద్రం టీచర్లను సత్కరిస్తున్న దళితరత్న అవార్డు గ్రహీత చిలుగూరి శ్రీకాంత్ తదితరులు

## అంగన్ వాడి టీచర్లకు చిలుగూరి శ్రీకాంత్ సత్కారం

**ఉప్పల్, మార్చి 8 ప్రభాతవార్త :**

మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ ఇందిరానగర్ లోని అంగన్ వాడి కేంద్రంలో టీచర్లను దళితరత్న అవార్డు గ్రహిత చిలుగూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా రాణించాలని, మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. అంగన్వాడి టీచర్ల సేవలు అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ టీచర్లు శోభారాణి, వెంకటమ్మ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు సుక్క కిరణ్ తదితరులు పాల్గొన్నారు.